నాంపల్లి లో ఐదు నామినేషన్లు

మెహిదీపట్నం, నవంబర్ 7 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ దాఖలు ప్రక్రియ కొనసాగుతున్నది. మంగళవారం నాంపల్లి నియోజకవర్గంలో ఐదు నామినేషన్లు దాఖలు అయ్యాయి. స్వతంత్ర అభ్యర్థుల్లో ఒకరు మహిళా కాగా మిగితా నలుగురు పురుషులు నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం ఉదయం ముందుగా జక్కుల విజయ లక్ష్మి నామినేషన్ వేశారు. అనంతరం ఎండీ.నౌషాద్ ఆలం, షాజుల్లా, అర్షద్ అహ్మద్, సికందర్ అలీ నామినేషన్లు వేశారని రిటర్నింగ్ అధికారి లావణ్య తెలిపారు. ఇప్పటి వరకు ప్రధాన పార్టీల్లో ఎంఐఎం అభ్యర్థి ఒక్కరే నామినేషన్ వేశారని, అన్నీ కలిపి ఇప్పటి వరకు ఏడు నామినేషన్లు వచ్చాయని ఆమె చెప్పారు.

కార్వాన్‌లో కౌసర్ ప్రచారం

గుడిమల్కాపూర్ డివిజన్‌లోని ఖాదర్‌బాగ్‌లో కార్వాన్ ఎంఐఎం అభ్యర్థి కౌసర్ మొహినుద్దీన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో కార్యకర్తలు ఉత్సాహంతో డాన్సులు చేశారు. మొఘల్ నగర్‌లో కార్వాన్ రజక సంఘం నాయకులు కౌసర్ మొహినుద్దీన్ ను సన్మానించారు.

- కార్వాన్, నవంబర్ 7

బజార్‌ఘాట్‌లో పర్యటన

నాంపల్లి, రెడ్‌హిల్స్ డివిజన్ బజార్‌ఘాట్‌లో మంగళవారం ఉదయం ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ మాజీద్ హుస్సేన్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు ముస్తాక్, జాఫర్‌ఖాన్, ఆరిఫ్ రిజ్వాన్, ఎండీ.మూసా, డాక్టర్ షేక్ ఖాసీం, సర్పరాజ్ సిద్ధిఖీ పాల్గొన్నారు.

- మెహిదీపట్నం, నవంబర్ 7

కార్వాన్ ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కౌసర్ మొహినుద్దీన్‌ను మంగళవారం నానల్‌నగర్ డివిజన్ ఖాదర్‌బాగ్‌లో నాయకులు మహ్మద్ షబ్బీర్‌ఖాన్ అతిపెద్ద పూదీన దండతో సన్మానించారు. కౌసర్ మొహినుద్దీన్‌ను మిస్రితో తులాభారం చేశారు. కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

- మెహిదీపట్నం, నవంబర్ 7

టీఎన్జీవో ఉస్మానియా యూనిట్ కార్యవర్గం ఎన్నిక

సుల్తాన్‌బజార్, నవంబర్ 7: టీఎన్జీవో ఉస్మానియా దవాఖాన యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మంగళవారం నాంపల్లి గృహకల్ప ఆవరణలోని టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాల యంలో నిర్వహించిన టీఎన్జీవో ఉస్మానియా దవాఖాన యూనిట్ ఎన్నికల కు ఎన్నికల అధికారిగా జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్ కుమార్, సహాయ ఎన్నికల అధికారిగా శాఖ ఉపాధ్యక్షులు కురాడి శ్రీనివా స్ వ్యవహరించారు. ఏకగ్రీవ ంగా ఎన్నికైన సభ్యుల వివరాలను ఎన్నికల అధికారులు వెల్లడించారు. టీఎన్జీవో ఉస్మానియా దవాఖాన యూనిట్ అధ్యక్షుడిగా మహమ్మద్ అబ్దుల్ రహీం, అసోసియేట్ అధ్యక్షుడిగా పి.రాజు, ఉపాధ్యక్షులుగా డి.వి. కులకర్ణి, మహమ్మద్ ఫయాజ్ ఖాన్, కార్యదర్శిగా లక్ష్మి,సంయుక్త కార్యదర్శులుగా అనూప్‌కుమార్, మహమ్మద్ మన్సూర్ అహ్మద్, కోశాధికారిగా వి.శోభ, కార్యనిర్వా హణ కార్యదర్శిగా ఎస్.మధుసూదన్, కార్యనిర్వాహక సభ్యులుగా ఖాజా నసీరుద్దీన్, సయ్యద్ ఆసిఫ్, సీఎన్ కల్యాణ్, ఎమ్ అఖిల, ఎన్.సురేఖ ఎన్నికైనట్లు వారు వివరించారు. అనంతరం జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ కార్యవర్గానికి నియామకపత్రాలను అందజేసి అభినందించారు. యూనిట్ నూతన కార్యవర్గం ముజీబ్‌హుస్సేనీ, కార్యదర్శి ఎస్.విక్రమ్‌కుమార్, మాజీ కార్యదర్శి ప్రభాకర్, ఎన్నికల అధికారులు కేఆర్.రాజ్‌కుమార్, కురాడి శ్రీనివాస్‌లను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ.. టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తొమ్మిదవ స్పోర్ట్స్ , గేమ్స్‌లో ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు ముజీబ్ హుస్సేనీని సన్మానిస్తున్న టీఎన్జీవో ఉస్మానియా దవాఖాన యూనిట్ నూతన కార్యవర్గం

రాజేంద్రనగర్ నుంచి కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బి.రవియాదవ్‌కు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం రావడంతో స్థానిక నాయకులు మంగళవారం రవియాదవ్‌ను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు అబ్దుల్ సలాం ఖాలేదీ, మాతంగి రమేశ్, షబ్బీర్ ఖాలేదీ పాల్గొన్నారు. - మెహిదీపట్నం, నవంబర్ 7

మరమ్మతుల కారణంగా

మెహిదీపట్నం, నవంబర్ 7 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ సబ్‌డివిజన్ పరిధిలో11 కేవీ విజయ్‌నగర్ కాలనీ ఫీడర్ విజయ్ నగర్ కాలనీ బస్‌స్టాప్, విజయ్‌నగర్ కాలనీ ఫుడ్ వరల్డ్, లక్కీ కిరాణ అండ్ జనరల్ స్టోర్, మిల్క్ బూత్ ఓల్డ్, న్యూ, 11 కేవీ పీఎస్ నగర్ ఫీడర్ హాకీ గ్రౌండ్, పీఎస్ నగర్, మాసాబ్‌ట్యాంక్, యూనివర్సల్ బేకరి, ఆంధ్రాబ్యాంక్, జేఎన్టీయూ వెనక వైపు, శాంతి నగర్, క్యాస్టిల్ హిల్స్, ఎన్ఎండీసీ, విజయ్‌నగర్ కాలనీ ప్రాంతాల్లో బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 : 30 గంటల వరకు,11 కేవీ అప్జల్‌సాగర్ ఫీడర్ బడీ మసీద్, ఫుట్‌బాల్ గ్రౌండ్, జాఫర్ గ్రౌండ్, అన్వరులూం కాలేజ్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

విద్యార్థుల్లో జిజ్ఞాస పెరగాలి

చార్మినార్, నవంబర్ 7 : విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తున్నామని ఫలక్‌నుమా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వసంత కుమారి అన్నారు. మంగళవారం కాలేజీలో యూ అండ్ మీ.. స్వప్నిక రేహా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకలాజికల్ హెల్త్‌పై రెండు రోజుల వర్క్‌షాప్ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వసంత కుమారి మాట్లాడుతూ.. విద్యార్థులు మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని, ఖచ్చిత సమాచారంతో సందేహాన్ని నివృత్తి చేసుకోవాలని సూచించారు. పరిష్కార మార్గాలు గుర్తించలేక పోతే అపోహలు అలాగే ఉంటాయన్నారు. కార్యక్రమంలో యూ అండ్ మీ ఆర్గనైజేషన్ కన్వీనర్ సైకలాజిస్ట్ డాక్టర్ వీరేందర్ విద్యార్థుల్లో దాగి ఉండే ఒత్తిడి కారకాలతోపాటు వివిధ మానసిక ఆరోగ్య పరిస్థితులపై విలువైన సూచనలు సలహాలను అందించారు. అనంతరం స్వప్నిక రేహా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మహాలక్ష్మి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్క్‌షాపులో పాల్గొన్న సైకాలజిస్టులు, అధ్యాపకులు

ఖైరతాబాద్ సర్కిల్ నూతన డీఎంహెచ్‌ఓగా నియమితులైన పుట్లా శ్రీనివాస్‌ను సన్మానించిన కార్వాన్ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ తదితరులు. - కార్వాన్, నవంబర్ 7

ఆయుర్వేదంపై అవగాహన ర్యాలీ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ హెరిటేజ్ (ఆయుష్) ఆధ్వర్యంలో ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఆయుర్వేద వైద్యంపై సైదాబాద్ డివిజన్ పరిధిలోని రెవెన్యూ బోర్డు కాలనీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ జీపీ ప్రసాద్ కాలనీ వాసులు, మహిళలు, సీనియర్ సిటిజన్స్, యువకులకు ఆయుర్వేద వైద్యం ప్రాధాన్యతపై అవగాహన కల్పించి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆయుష్ సంస్థ ఉద్యోగులు, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు. - సైదాబాద్, నవంబర్ 7

తానా ప్రశంసా పత్రం

సైదాబాద్, నవంబర్ 7 : వందే విశ్వమాతరమ్ కార్యక్రమంలో భాగంగా శత శతక కర్త చిగురుమల్ల శ్రీనివాస్ తెలుగు భాషోద్యమం కోసం శతకాలను గానం చేసినందుకు తానా ని ర్వాహకులు ప్రశంసా పత్రం పంపారని తెలంగాణ జాగృతి మలక్‌పేట కన్వీనర్ తిరునగరి రాధ తెలిపారు. ఉత్తర అమెరి కా తెలుగు సంఘం (తానా), 100 తెలుగు సంఘాల ఆధ్వర్యంలో 100 దేశాలలో శాంతి సద్భావనా యాత్రలో భాగంగా అందజేస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. శతకాలను గానం చేసే ఇంతటి బృహత్తరమైన కార్యక్రమంలో భాగస్వాములు చేసి ప్రోత్సహించి ముందుకు నడించిన మోటూరి నారాయణ రావుకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.